ప్రజాశక్తి

Vol. 2, no. 13

(Jan. 14, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 13

(Jan. 14, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

# ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2 ] బెజవాడ 14—1—47 మంగళవారం [ సంచిక 13

## భారత నావికుని నిరాహారవ్రతం

జాంనగర్, జనవరి 10

"వాల్‌సురా" అనే యుద్ధనౌకమీద భారత నావికుడుగా పనిచేస్తూన్న జార్జి జోసెఫ్ (తిరువాన్కూరు) 7 వ తేదీ నుంచి నిరాహారవ్రతం చేస్తున్నట్లు రూఢిగా తెలుస్తోంది.

జనవరి 2 వ తేదీ సెలవురోజున అధికారులు సెలవు గంట కొట్టలేదట. జోసెఫ్ తాను డ్యూటీ విడిచి బయటికి వెళ్తానని చెబితే అధికారులు అంగీకరించలేదట. మరునాడు ఆయన నిరసన సూచకంగా పనినుంచి విరమిస్తానని చెప్పారు. వెంటనే ఆయన్ను జైలులో పెట్టారు. జైల్లో నిరాహారవ్రతం చేస్తున్నారు.

## లండన్‌లో భారతవిద్యార్థుల అగచాట్లు

లండన్, జనవరి 11

ఇండియానుంచి ఇంగ్లండ్ వెళ్ళి చదువుకొనే భారత విద్యార్థులకు సరియైన గృహావసతిలేక, బాధపడుతున్నారు. ఈ పరిస్థితివారిలో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.

ఈవేళ లండన్ మజ్లిస్ (భారత విద్యార్థులసంస్థ) వార్షికసభలో ప్రభుత్వ కార్యాలయంవారి చేతగానితనాన్ని అశ్రద్ధను, ఖండిస్తూ, వెంటనే విచారణ జరపవలసిందని ఒక తీర్మానం చేశారు.

# ప్రజాసేవకుల కుటుంబాలకు ఇళ్లులేకుండా చేస్తున్నారు

## నల్లగొండ తాలూకాలో పోలీసు దారుణాలు

(మా విలేఖరి)

నల్లగొండ, జనవరి 10

నల్లగొండతాలూకాలో పోలీసులు, మిలిటరీ గ్రామాలమీదపడి, అనేకమందిని అరెస్టు చేయడం, చెప్పరాని హింసలకు గురిచేయడం, పాఠకులకు తెలిసిన విషయమే. ఇప్పుడు ప్రజలలో భీతావహం కలిగించడానికి పోలీసులు గ్రామ ముఖ్యుల యిండ్లమీదపడి, జప్తులు ప్రారంభించారు. లంచాలుకూడ వసూలుచేయడాని కుద్యుక్తులవుతున్నారు. కాని ప్రజలు లొంగడంలేదు.

### నకరెకల్లులో

నకరెకల్లు గ్రామంలో కామ్రేడ్ పన్నాల పుల్లారెడ్డి ఇంటిని, ఆ యింట్లో ఆంధ్రమహాసభ ఆఫీసుఉన్నదనే పేరుతో, దాదాపు 20 రోజులక్రింద స్థానికపోలీసులుజప్తుచేశారు. వీరు ఆంధ్రమహాసభ గ్రామకమిటీఅధ్యక్షులు. ఇప్పుడుజైల్లో ఉన్నారు. వీరి కుటుంబాన్ని కంటూ పోలీసులు కొంత ధాన్యం బయట పోసి, ఇంటికి తాళంవేశారు. వీరిభార్య ఇప్పుడు నలుగురు చిన్నపిల్లలతో వేరేచోట నివసిస్తూంది. ఈ విధంగా ప్రజల్లో భయం కల్పించాలని పోలీసులు ఎత్తు. రెండోవైపు ఆమెనుండి లంచాలు కాజేయడానికి ప్రయత్నించారు. కాని ఆమె నిరాకరించింది. జైల్లోఉన్న కామ్రేడ్ పుల్లారెడ్డిగారికి ఈ విషయం తెలియజేస్తే, "ఇల్లు పోయినా, భూములుపోయినా పరవాలేదు. ధైర్యంగా ఉండ"మని చెప్పారు.

### చెరుకుపల్లిలో

చెరుకుపల్లిగ్రామంలో కామ్రేడ్ పి. రామలింగయ్యగారి ఇల్లుకూడా పైవిధంగానే జప్తుచేశారు. వీరు ఆంధ్రమహాసభ తాలూకా నాయకులలో ఒకరు. ప్రస్తుతం జైల్లో వున్నారు. కుటుంబము వేరేచోటఉంటున్నది. తిండికి బాధపడుతున్నా, పోలీసులకు లొంగిపోలేదు.

### తుంగతుర్తిలో

తుంగతుర్తి గ్రామంలో గ్రామకమిటీ ముఖ్యులగు కామ్రేడ్ చెన్నా కృష్ణారెడ్డిగారి కొరకు పోలీసులు తిరుగుచున్నారు. వీరు లేని సమయానవచ్చి భార్యాపిల్లలను బైటికి వెళ్ళగొట్టి, ఇల్లు జప్తుచేశారు. వీరి భార్య ఇప్పుడు ఇతరుల ఇంటిలో వుంటూఉన్నది. భర్త రహస్యంగా వుంటున్నాడు. అయినా ఆమె ధైర్యంగావుంది.

కొప్రోలు గ్రామ నాయకుడగు బోళ్ళ వెంకయ్యగారి తమ్ముని ఇదివరకే అరెస్టు చేశారు. వ్యవసాయం దెబ్బతిన్నది. వీరిని కూడా అరెస్టుచేయ జూచారు; కాని దొరకలేదు. పటేళ్ళు వీరిని రాజీపడమన్నారు. కాని రాజీ పడలేదు. వీరిని లొంగదీయాలనే ఉద్దేశంతో, దాదాపు 15 రోజుల క్రింద ఎవరు లేని సమయాన పోలీసులు ఇంట్లో ప్రవేశించి తాళాలు విరగ్గొట్టారు. పెట్టెలన్నీ వెదికారు. ఒక పెట్టెలో ఉన్న రు. 70 తీసుకున్నారు. ఇంతలో స్త్రీలు, వీరి ముసలితండ్రి రాగానే వారిని బైటికి వెళ్ళగొట్టి తాళాలు వేశారు. లంచంయిస్తే ఇల్లు స్వాధీనం చేస్తామన్నారు. కాని కుటుంబం నిరాకరించింది.

బొప్పారం గ్రామంలో ఒక కంపాలి ఇల్లును పై విధంగానే జప్తుచేశారు. కార్యకర్తలు అప్పుడప్పుడు వీరి ఇంట్లో ఉండటమే [illegible]

## మద్రాసులో సమ్మెల పరంపర

(మా విలేఖరి)

మద్రాసు, జనవరి 11

మద్రాసులో యీమధ్య ప్రతిరోజూ ఏదో ఒక పరిశ్రమలో కార్మికులు సమ్మెచేయడం, తమ కనీస కోర్కెలను గూర్చి ప్రజల్లో ప్రచారంచేసుకుంటూ ఊరేగింపుగావెళ్ళడం, చూస్తున్నాను. లోగడ కొన్ని ప్రదర్శనల్లో కాంగ్రెసు పతాకాలు, కాంగ్రెసు నినాదాలు కూడ కనబడుతున్నాయి.

### కార్మికుల ప్రధాన కోర్కెలు

కరువుభత్యం ఎక్కువచేయాలి; జీతాలు పెంచాలి — ఇవి కార్మికుల ప్రధాన కోర్కెలు.

ప్యారీ కంపెనీ కార్మికులు 15 రోజులు వరుసగా సమ్మెచేసి, ప్రభుత్వం పరిష్కారకర్తను నియమించడాని కంగీకరించడంవల్ల, యీ వేళ పనుల్లోచేరారు.

స్వధర్మ స్వరాజ్యసభకు అధ్యక్షుడనని చెప్పుకునే కోటా సూర్యనారాయణరావుగారి ఫౌండ్రీలో 200 మంది కార్మికులు గత 20 రోజులనుంచి సమ్మెచేస్తున్నారు. ప్రతిరోజూ వీరు కాంగ్రెసు నినాదాలు వ్రాయబడిఉన్న బ్యానర్లతో ఊరేగింపులుజరుపుతున్నారు. మానవమాత్రునికి అవసరమైన కనీసజీతాలు కోరుతూ నినాదాలు చేస్తున్నారు.

గత 10 రోజులనుంచీ 1200 మంది క్రోమ్‌పేట తోళ్ళ కార్మికులు పనులకు వెళ్ళడం లేదు. కరువుభత్యం, జీతాలు ఎక్కువ చేయాలనీ, బోనసు ఇవ్వాలనీ, వారు కోరుతున్నారు.

బిన్నీ ఇంజనీరింగ్ వర్క్సు ఒక పెద్ద యూరపియన్ షావుకారుది. అందులో, బట్టలమిల్లుల కుపయోగపడే కొన్ని సామగ్రులు, ట్రాంకార్ల బాడీలు, చిన్న చిన్న ఓడలకు ఉపయోగించే సామగ్రి తయారవుతుంది. ఈ వర్కుషాపులో పనిచేసే 800 మంది కార్మికులు ఎక్కువ జీతాలు కోరుతూ సమ్మె చేస్తున్నారు. రోజూ కాంగ్రెసు జెండాలతో ప్రదర్శనాలు చేస్తున్నారు.

### గవర్నమెంటు ఆసుపత్రులలో గంటసేపు సమ్మె

నిన్న వివిధ గవర్నమెంటు ఆసుపత్రులలో పనిచేసే వేలకొలంది పనివారలు, గవర్నమెంటు ఇంజనీరింగ్ కార్మికులు ఒకేసారి గంటసేపు పనులు మాసవేశారు. ప్రభుత్వ గుమాస్తాలకు యిచ్చిన నెలరోజుల బోనసు తమకుకూడా ఇవ్వాలని వీరి కోరిక.

### మోటారు కార్మికులలో సమ్మె బ్యాలటు

ఈవేళ సింప్సన్ ఆటోమొబైల్ ఇండస్ట్రీలో (కార్లు, బస్‌లు, లారీలు బాగుచేసే కర్మాగారం) సమ్మె బ్యాలటు తీసుకోబడింది. 100 కి 100 మంది కార్మికులు సమ్మెకు అనుకూలంగా వోటుచేశారు. ఎడిసన్, జార్జి ఓక్స్, ఫోర్డు సర్వీసు, శ్రీరామవిలాస్ మొదలైన మోటారు కంపెనీలలో పనిచేసేవారుకూడా సమ్మె బాలటు త్వరలో నేతీసుకోబోతున్నారు.

## సంస్థాన ప్రజా నాయకునిపై ఆంక్ష

### తిరువాన్కూరు ప్రభుత్వ చర్య

తిరువేంద్రం, జనవరి 12

అఖిలభారత సంస్థాన ప్రజామహాసభ సంయుక్త కార్యదర్శి కె. బి. మీనన్‌గారు వాయలార్, షెర్తల్లీ ప్రాంతంలో ప్రజలకు సహాయం చేయడానికి తిరువాన్కూరు వస్తున్నానని తెలియజేశారు. సంస్థాన ప్రభుత్వం ఆయన రాకూడదని ఆంక్ష విధించింది. ప్రస్తుతం అక్కడి ప్రజలకు ఎవరి సహాయం అక్కర్లేదని కారణం చెప్పింది.

లోగడ వాయలార్, షెర్తల్లీ ప్రాంతంలో ప్రజలు సంస్థాన సైనికుల్ని, పోలీసుల్ని ప్రతిఘటించారు. అక్కడి గ్రామాలు చెప్పరాని క్రూరహింసలకు గురిఅయాయి.

# పడమటి ఆసియా కూటమి ఏర్పరచడానికి బ్రిటన్ కుట్ర

## ట్రాన్స్‌జోర్డాన్-టర్కీ ఒడంబడిక అంతరార్థం

అంకారా, జనవరి 11

ట్రాన్స్‌జోర్డాన్‌రాజు అబ్దుల్లా ఇక్కడికి ప్రభుత్వఅతిథిగావచ్చాడు. టర్కీతో స్నేహపు ఒడంబడిక అంటూ ఒకటి చేసుకొన్నాడు. ఈ విషయమై పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "టర్కీ, అఫ్ఘనిస్తాన్ ఇరాన్ ఉత్తరాఫ్రికా, ఇండియాలో మున్ముందు ఏర్పడే పాకిస్తాన్, ఇతర అరబ్ రాజ్యాలు కలిసి ఒకకూటమిని ఏర్పరచాలి" అని అన్నాడు. టర్కీ-అరబ్ కూటమికై సూచనలే గాని తీవ్రప్రయత్నాలు జరగలేదన్నాడు.

ఈ ఒడంబడికపట్ల టర్కీ పత్రికలు సంతృప్తిని ప్రకటించుతున్నాయి. కాని, ట్రాన్స్‌జోర్డాన్ చర్యలు అరబ్బులలో విమర్శలకు దారితీస్తున్నాయని కొన్ని సిరియా పత్రికలు వెల్లడించాయి.

### బ్రిటిషువారి కుట్రలో భాగమే ఇది

(మా లండన్ విలేఖరి)

లండన్, జనవరి 11

పడమటి ఆసియాలో బ్రిటిష్ యాజమాన్యాన ఒక కూటమి ఏర్పరచడానికి కుట్ర జరుగుతోంది. ఇప్పటి ట్రాన్స్‌జోర్డాన్-టర్కీ ఒడంబడిక ఆ కుట్రలో ఒక భాగమే.

టర్కీ విదేశాంగమంత్రి కొన్నాళ్ళక్రితం ఒక సిరియా పత్రికా విలేఖరితో మాట్లాడుతూ, టర్కీ, సిరియా లెబనాన్, ట్రాన్స్‌జోర్డాన్, పాలస్తీనాలతో స్నేహ ఒడంబడికలు చేసుకోగోరుతుందని చెప్పారు. ఇటీవల టర్కీ ఇరాక్‌తో చేసుకొన్న ఒడంబడికలాంటిదే మిగిలినవాటితో కూడా చేసుకోవాలనే ఇచ్ఛను ప్రకటించాడు.

పడమటి ఆసియాలో బ్రిటన్ యాజమాన్యాన ఒకకూటమి ఏర్పరచాలని ఇక్కడి పరిపాలకవర్గం చాన్నాళ్ళుగా ఆలోచిస్తూంది. 1945 సెప్టెంబర్‌లో పడమటి ఆసియాలోని బ్రిటిష్ రాయబారుల సమావేశం లండన్‌లో జరిపారు. ఈజిప్టు, ఇరాక్, పాలస్తీనా, సిరియా, లెబనాన్ మొదలగు దేశాలలో జాతీయోద్యమాన్ని అణచడానికి, సోవియటుకు వ్యతిరేకంగా ఒక కూటమి నేర్పరచడానికి మంతనాలు జరిపారు.

యుద్ధానికి పూర్వం సాదాబాద్ ఒడంబడిక చేసుకొన్న దేశాలతో అరబ్‌లీగ్ (అరబ్బు రాజ్యసమితి)ను కలపాలని వీరి ప్లాను. (సాదాబాద్ ఒడంబడిక 1934 లో జరిగింది. ఇరాక్, ఇరాన్, అఫ్ఘనిస్తాన్, టర్కీలు ఈ ఒడంబడికలో సంతకాలు జరిపాయి. రాజకీయసహకారమూ, పరస్పర స్నేహమూ ఈఒడంబడికలోని ముఖ్యాంశం.) కాని ఇందుకు పై ఒడంబడికలో సంతకాలు చేసిన రెండు దేశాలు ఇరాన్, అఫ్ఘనిస్తాన్‌లు అంగీకరించలేదు. టర్కీ ఒక్కటే మిగిలింది. టర్కీ అరబ్బుల మధ్య చాలకాలంగా వైషమ్యం కల్గివుంది. అనేక శతాబ్దాలు అరబ్బులను అణచి పరిపాలించిన దేశం అది. ఇం-తేగాక ఇటీవల - అంటే 1938 లో - అలెగ్జాండ్రెట్టాను సిరియానుంచి టర్కీ లాక్కొంది. అందుచే అరబ్బు దేశాలకూ టర్కీకిగల వైషమ్యాన్ని అంతరింపజేయాలి. ఇందుకు ఇరాక్ మాజీప్రధాని నూరీ సయ్యద్ పూనుకొన్నాడు. ఇతడు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల తొత్తు. ఇతని ప్రోద్బలంతోనే ఇరాక్-టర్కీల ఒడంబడిక జరిగింది.

తర్వాత ఈజిప్టులో అరబ్బు రాజుల అధ్యక్షులూ, సమావేశమయ్యారు. లెబనాన్ ప్రతినిధివర్గం ఒకటిటర్కీని సందర్శించింది. ఆ తర్వాత ఈజిప్టురాజు విహారానికి అంటూ టర్కీ వెళ్ళాడు. ఇలామంతనాలుజరుగుతున్న సమయంలో, టర్కీ మొదలకుండా కూర్పులేదు. టర్కీలోని విమానాశ్రయాలు, కింక [illegible]

(మిగతా 4 వ పేజీలో)

# ఫ్రెంచి ఇండియా అసెంబ్లీకి సర్వాధికారాలు ఉండాలి

## ప్రజాపక్ష సంఘటనలో తీర్మానాలు

(మా విలేఖరి)

పుదుచ్చేరి, జనవరి 8

జనవరి 4, 5 తేదీలలో ఇక్కడ ఫ్రెంచి ఇండియా ప్రజాపక్ష సంఘటన సభ్యుల సమావేశం జరిగింది. ఫ్రెంచి ఇండియాలో కొత్త సంస్కరణల ప్రకారం ఎన్నుకోబడిన అసెంబ్లీలో ప్రజాపక్ష సంఘటన సభ్యులు అవలంబించవలసిన విధానాన్ని నిర్ణయించుకొనేటందుకై ఈ సభ జరపబడింది.

అసెంబ్లీ సభ్యుడు 'జ్ఞాన' (హరిజన్) సభకు అధ్యక్షతవహించారు. ఆయన తమ అధ్యక్షోపన్యాసంలో నూతన సంస్కరణల బండారం బయటపెట్టి, అధికారం గవర్నరు చేతినుండి విదేశాంగమంత్రికి వచ్చిపడిందేగాని ప్రజలకు కాదన్నారు.

సభలో వి. సుబ్బయ్య, (ఫ్రెంచిఇండియా కమ్యూనిస్టు నాయకుడు, లాంబర్టు సరవణే మొదలగు నాయకులు వుపన్యసించారు. భారతదేశంలోని ఫ్రెంచి ప్రాంతాలన్నిటి నుండి 108 మంది ప్రతినిధులు సమావేశానికి వచ్చారు.

సభలో అనేక తీర్మానాలు చేయబడ్డాయి. ఫ్రెంచి ఇండియాకు సర్వాధికారాలుగల అసెంబ్లీ కావాలని కోరుతూ ప్రస్తుత అసెంబ్లీని సర్వాధికారాలుగల అసెంబ్లీగామార్చేటందుకు తగుచర్యలు తీసుకొనేటందుకై అసెంబ్లీ సభ్యులకు అధికారం ఇస్తూ తీర్మానించారు.

మరొక తీర్మానంలో వియట్-నామ్ రిపబ్లిక్కు యెడ సానుభూతి తెలుపుతూ, వియట్ - నామ్‌పై దండయాత్రను ఆపవలసిందని ఫ్రెంచి ప్రభుత్వాన్నికోరారు. ఫ్రెంచి ఇండియానుండి పంపిన సైనికులను వెంటనే తిరుగురావాలనీ, అటువంటి దురాక్రమణకు ఫ్రెంచి ఇండియను ప్రజలను రిక్రూటు చేయగూడదనీ తీర్మానించారు.

ఫ్రెంచి ఇండియా బడ్జెటుపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కామ్రేడ్ వి. సుబ్బయ్య ఫ్రెంచి ప్రభుత్వవిధానాన్ని తీవ్రంగా విమర్శించారు. అబడ్జెటును ప్యాసు చేసేటందుకై వెనుకటి శాసనసభను హడావిడిగా ప్రభుత్వం సమావేశ పరచింది. కొత్త అసెంబ్లీకి సర్వాధికారాలు వున్నాయంటూనే ఫ్రెంచి విదేశాంగ మంత్రి నియమించిన వుద్యోగుల జీతాలపై అసెంబ్లీకి అధికారం లేదన్నారు. యూరపియను ఆఫీసర్లను హెచ్చుగా తీసుకువస్తూ, వారికి విశేష మొత్తాలు జీతాలకై ఖర్చు పెట్టడాన్ని ఖండించారు. రాబోయే అసెంబ్లీ సమావేశంనాటికి ఆఫీసర్ల జీతాలపై ఫ్రెంచి విదేశాంగ మంత్రికిగల అధికారం రద్దుచేసి, దానిని కొత్త అసెంబ్లీకి ఇవ్వకపోతే సభ్యులంతా అసెంబ్లీని బహిష్కరించాలని తీర్మానించబడింది.

పై తీర్మానాలనుబలపరుస్తూ లాంబర్ట్ సరవణే మాట్లాడారు. మన కోరికలను తీర్చకపోతే పన్నుల నిరాకరణ ప్రారంభిస్తామని చెప్పారు.

దొంగవర్తకులను కఠినంగా శిక్షించాలనీ, వోటు హక్కునింకా ఎక్కువ మందికివ్వాలనీ, పౌరసత్వపుహక్కుల నివ్వాలనీ, మునిసిపాలిటీలకు ఎక్కువ అధికారాలుండాలనీ తీర్మానాలు చేశారు. కార్మికులు, రైతులు, విద్యార్థుల కోరికలకు సానుభూతి తెలుపుతూ, వారికోరికలను మన్నించాలనే తీర్మానంమీద ఫ్యాక్టరీలనుండీ, పల్లెలనుండి వచ్చిన కార్మిక ప్రతినిధులూ, రైతు ప్రతినిధులూ ఉపన్యసించారు.

మహాసభఅందరిలోనూ మహోత్సాహాన్ని రేకెత్తించింది. అధిక జీతాలతో అనవసరంగా యూరపియను ఆఫీసర్లను తమ నెత్తిని రుద్దుతూన్న ఫ్రెంచి ప్రభుత్వనీతిని ప్రతిఘటించాలనే భావం అందరిలోను కలిగింది.

ఒక ముస్లిం వకీలు మాట్లాడుతూ, సభా కార్యక్రమం స్వాతంత్ర్యపోరాటానికి పిలుపు [illegible]

భత్యం ఇవ్వాలి; 3 నెలల బోనసు ఇవ్వాలి; అందరికీరు. 15చొప్పున జీతాలు హెచ్చించాలి.

హో అండ్ కంపెనీ అనే ముద్రణాలయములో 150 మంది కార్మికులు సమ్మెనోటీసు ఇచ్చారు. కాక్స్టన్, ఎడిసన్ మొదలైన ప్రెస్సులలో కూడా సమ్మె నోటీసు తీయబోతున్నారు. 3 నెలల బోనసు ప్రతి కార్మికునికీ యివ్వాలని వీరు కోరుతున్నారు.

ఈ విధంగా కార్మికులు తమ జీవనోపాధికి మరో గత్యంతరంలేక సమ్మెలు చేస్తూంటే, ప్రభుత్వం కార్మికనాయకులమీద క్రూరమైన నిర్బంధవిధానం అమలుజరుపుతోంది. అనేకమంది అరెస్టు చేయబడు [illegible]

## సంక్రాంతి సెలవు

14 వ తేదీ సంక్రాంతి సెలవు కాబట్టి 15 వ తేదీ పత్రిక వెలువడదు. మా పాఠకులందరికీ సంక్రాంతి అభివందనాలు.

ప్రజాశక్తి

1947 జనవరి 14 : మంగళవారం

## పోతునూరు అరెస్టులు

పోతునూరు మొఖాసా చింతలపూడి తాలూకాలోనిది. ఇతర తరతరాలనుంచి సాగుచేస్తున్న భూమినుంచి రైతులను తొలగించడానికి మొఖాసాదారు పూనుకున్నారు. 107 సెక్షను క్రింద కేసుపెట్టారు.

## ఏలూరులో 144 సెక్షన్

## మద్రాసు కార్మిక నాయకుల అరెస్టు

### నిరసిస్తూ ఆందోళనచేయాలి

### రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుని ప్రకటన

బెజవాడ, జనవరి 12

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు సి. వి. కె. రావుగారు, మొన్న 8 వ తేదీన మద్రాసులో జరిగిన అరెస్టులను ఖండిస్తూ, దిగువ ప్రకటన చేస్తున్నారు.

"కాంగ్రెసు మంత్రివర్గం అధికారంలో ఎండగా, పోలీసులు ప్రజాసంస్థల ఆఫీసులపై యింత విచ్చలవిడిగా దాడిసల్పి, నాయకులను అరెస్టుచేసి, రికార్డులు స్వాధీనం చేసుకోడానికి విపరీత పరిస్థితు లేమివచ్చాయో తెలియటలేదు. ప్రజాసంస్థలకు పంకెళ్ళు, పోలీసు అధికార్లకు స్వేచ్ఛ – ఇదేనా ప్రజా మంత్రివర్గం అవలంబించవలసిన విధానం? రాష్ట్ర మందలి ట్రేడ్‌యూనియన్ ఉద్యమాన్ని, కమ్యూనిస్టు పార్టీని విచ్ఛేదించుటకు ప్రభుత్వం సాకులు వెదుకుతోందా – అనే అనుమానం కలుగుతోంది. ...

... కార్మికనాయకుల విడుదలకై తీవ్రాందోళనచేయండి. కాంగ్రెసు మంత్రి వర్గానికి, తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షునికి తీర్మానాలు, టెలిగ్రాములు పంపండి.

## రైల్వేవర్కుషాపునుంచి 12 గురు బర్తరఫు

### యూనియన్ చందాలు వసూలు చేసినందుకు

తిరుచునాపల్లి, జనవరి 11

రైల్వే అధికారులు తిరిగి కార్మికుల్ని రెచ్చగొడుతున్నారు. వర్కుషాపులో 12 గురు యూనియన్ నిర్వాహకులు విశ్రాంతి సమయంలో యూనియన్ చందాలు వసూలు చేసినందుకు అధికారులు వారందరినీ సస్పెండు చేశారు.

## గవర్నరుకు మెమోరాండం

### రైల్వే కార్మికుల కోర్కెలు

గుంతకల్లు, జనవరి 11

జనవరి 10 న మద్రాసు గవర్నరు గుంతకల్లును సందర్శించగా రైల్వేకార్మికులు వీరికి ...

... రైల్వే కాలనీలో రాత్రులందు పోలీసుగస్తీ కావాలనీ, యూ. టీ. కరప్షన్ కాళి సక్రమంగాను, చురుకుగాను పనిచేయాలనే కోర్కెలు మెమోరాండంలో వున్నాయి.

# ఏలూరులో 144 పొడిగింపు

# యజమానుల రక్షణకొరకే

ఏలూరు, జనవరి 11

పశ్చిమ గోదావరిజిల్లా ట్రేడ్‌యూనియను ఆర్గనైజరు నర్రా అంజనేయులుగారు ఇలా వ్రాస్తున్నారు:

అక్రమంగా పొడిగింపబడిన 144 సెక్షను అదునుగా తీసుకొని కిట్టా సుబ్బారావుగారు తన మిల్లునుండి 6 గురు కార్మికులను పని నుండి తొలగించారు. రైసు, ఆయిల్‌మిల్లు యజమానులు ఫ్యాక్టరీ కార్మికుల కోర్కెలను ఏమాత్రం తీర్చకుండా, మొండిపట్టు పట్టుకొని కూర్చున్నారు. ఇన్నుయజమానులు లోగడ తమచేతులతో కావించిన అగ్రిమెంటును కాలదన్ని, ఇన్ను కార్మికులను పీల్చుకు తింటున్నారు.

ఇదే విధముగా శ్రీ కృష్ణా జూట్ ...

... యజమానులు - అధికార్లు కుట్ర పన్ని యీ 144 సెక్షన్ పొడిగించారని స్పష్టమగుచున్నది.

## ఏలూరు వకీలుపై 144 వ సెక్షన్

### సాక్ష్యం వినాలని హైకోర్టు తీర్పు

[మా విలేఖరి]

లోగడ, ఏలూరు లోకల్ కార్మికుల సమ్మె సందర్భంలో సబ్ మేజస్ట్రేటు వకీలు కృష్ణావతారంగారి మీద 144 సెక్షన్ జారీ చేశారు. దానిమీద కృష్ణావతారంగారు జిల్లా మేజస్ట్రేటుకు రివిజన్ పిటీషన్ దాఖలుచేసుకున్నారు. అందులో, తాను కమ్యూనిస్టుల పక్షాన వాదించినంతమాత్రాన, ఎట్టి విచారణ జరపవలసిన అవసరంలేదనీ, సబ్ మేజస్ట్రేటు ఉత్తరువు సక్రమంగానే ఉన్నదనీ వ్రాశారు.

కృష్ణావతారంగారు హైకోర్టులో ఈ విషయమై రివిజన్ పిటీషను దాఖలు చేశారు. దానిపై నిన్న హైకోర్టు జడ్జీ జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువును రద్దుచేస్తూ తీర్పు చెప్పారు. కృష్ణావతారంగారు కమ్యూనిస్టుల పక్షాన కోర్టులో వాదించినంతమాత్రంచేత కమ్యూనిస్టు అభిమాని అనడానికి వీల్లేదనీ, ఎక్సు పార్టీగా 144 సెక్షన్ జారీచేసినప్పుడు సాక్ష్యం వినకపోవడం తప్పుఅనీ, వ్రాశారు. ఆయన తరపున సాక్ష్యంవిని, విచారణ జరపవలసిన ఉత్తరువులు జారీచేయబడ్డాయి.

## చీరాల కేసులో జామీను విరాకరణ

మద్రాసు, జనవరి 11

చీరాల రైల్వే డొమ్మీ కేసులో ముద్దాయిలుగా విచారింపబడుతున్న కామ్రేడ్ పి.ఎల్. నారాయణ మొదలైనవారిని జామీనుమీద విడుదలచేయడానికి వీల్లేదని హైకోర్టు జడ్జీ అప్పీలులో తీర్పు చెప్పారు. ...

## శానిటరీ యినస్పెక్టరు దౌర్జన్యం

## రాష్ట్రప్రతినిధుల సమావేశాలు

### అల్యూమినియం, ఇత్తడికార్మికులు జనవరి 16, 17 తేదీలలో

### తోళ్ళ కార్మికులు

బెజవాడలో జనవరి 26 న ...



## పాకిస్తాన్ పత్రిక నిజస్వరూపం ?

## నైజాం పొగడ్తలు! కమ్యూనిస్టులపై నిందలు!

"ఉన్నమాటంటే ఉలుకెక్కువ" అన్నారు పెద్దలు.

ఎం. మహబూబ్‌ఖాన్‌గారు నైజాం విరంకుశత్వాన్ని సమర్థించుతూ వ్రాసిన వ్యాసాన్ని 'ప్రజాశక్తి' ఖండించింది. అందుకు 'పాకిస్తాన్'కు కినుక వచ్చింది. ...

... విరుచుకొని మన మతస్థులు కానివారిని తొత్తులంటం గౌరవప్రదం కాదు" అని చెప్పు కొంది.

పైగా తమ వాదనకు తోడుగా శ్రీమతి అరుణాఅసఫాలీ, ద్వారకనాథ కచ్రూగార్ల ప్రకటనలను వినియోగించుకోవాలని ...

'షేక్ ముగ్దుం' కాల్చారనే వార్తను ప్రచారం చేశారని కమ్యూనిస్టులను ఖాన్‌గారు నిందించుతున్నారు. అర్థరాత్రివేళ అరెస్టులు జరిగినప్పుడు ప్రజలను బెదిరించుతూ తుపాకులు పేల్చినపుడు ప్రజలు ప్రమాదం జరిగిందనుకున్నారు. పత్రికలు ప్రకటించాయి. నిజం తెలిసాక సవరణ ప్రకటించాయికూడ.

ప్రజలలా అనుమానించడానికి తగిన కారణముందని షేక్ మగ్దుంగారు ప్రకటించారు. దానిని ప్రజాశక్తి ప్రకటించింది. మహబూబ్‌ఖాన్‌గారివ్యాసాన్ని ఖండించుతూ షేక్ మగ్దుంగారిచ్చిన సమాధాన్ని "పాకిస్తాన్" ప్రకటించలేదు. షేక్ మగ్దుం ప్రకటనవేయ నిరాకరించడం నైజాం ప్రభువుయెడ పక్షపాతానికి రుజువుకాదా?

10 వ తేదీ పత్రికలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నమ్మినబంటు, తెలంగాణా ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలకు బాధ్యుడైన సర్ మీర్జా యిస్మాయిల్‌గారిని ...

## ఏలూరులో 144 సెక్షన్



## మోటారు కార్మికులపై ఓవర్‌లోడ్ కేసులు

తాడేపల్లి, జనవరి 11

పశ్చిమగోదావరిజిల్లా బస్‌వర్కర్ల యూనియన్ నాయకులు మీరాసాహెబ్‌గారు ఈ దిగువ ప్రకటనను చేస్తున్నారు.

ఓవర్‌లోడ్ పద్ధతివలన మోటారు కార్మికులు అనవసర కష్టనష్టాలకు గురి అవుతున్నారు. కార్మికుల తీవ్రఆందోళన ఫలితంగా ప్రభుత్వం ఈమధ్యనే ఓవర్‌లోడ్ చేస్తే యజమానుల "సి" పర్మిట్ రద్దుచేస్తామని ప్రకటించింది. దానిపై ఓవర్‌లోడ్ చేయటం మానివేయమని యజమానులు కూడ కార్మికులతో చెప్పారు. ఈ ఓవర్‌లోడ్ ఎప్పుడైతే అంతరించిందో అప్పటినుండి మోటారు కార్మికులుగాని, ...

... చిన మోటారు కార్మికులపై ఒక్క వారం రోజుల్లో సుమారు 150 న్యూసెన్సు కేసులు పెట్టడం ప్రజాశక్తి పాఠకులకు విదితమే. ఈ కేసులలో ఆశ్చర్యం కల్గించే విషయాలు ఎన్నో వున్నాయి. ఉదాహరణకు 1945 లో పెట్టబడిన కేసులు 1947 లో విచారణకు వస్తున్నాయి.

... నెంబరు 428 కానిస్టేబుల్ నెం 213 ఎమ్.డి.డబ్ల్యు. కారును ఓవర్‌లోడ్ చేయమని నిర్బంధించారు. కార్మికులు వ్యతిరేకించినా బస్సు దిగలేదు. దానిమీద కార్మికులు బస్సును పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి ప్రయాణీకులను సాక్ష్యంవేసుకుని కేసుకూడ పెట్టారు.

శ్రీ సీతారామాంజనేయ మోటారుబస్ సర్వీసు యజమాని కొండ్రలావుగారివద్ద షెడిచేస్తున్న గురుస్వామి అనే డ్రయివరు ఓవర్‌లోడ్ చేయ నిరాకరించగా ఉద్యోగం నుండి యజమానిచే బర్తరఫ్ చేయబడ్డాడు.

### మోటారు కార్మికుల కష్టాలు

#### 15 ఏండ్ల సర్వీసు - రు 25 జీతం

మాచీపీరు, జనవరి 10

మాచీపీరులో షేక్ యిస్మాయిల్. వీరి కొండ సుబ్బయ్య అనేవారు ఆరంభంనుంచి ఒకే యజమాని క్రింద క్లీనరుగా, కండక్టరుగా, డ్రైవరుగా వుద్యోగాలు చేసారు. ఇప్పుడు స్టాండ్ మాస్టర్‌గా పనిచేస్తున్నారు. 15 సంవత్సరాలు పనిచేసినా వీరిద్దరికీ యీనాడు 25 జీతమే. కరువుభత్యం లేదు. సెలవులు లేవు.

## సంఘంలో చేరితే పన్లు ఊడిపోయాయి

విశాఖపట్నం, జనవరి 11

యూనియన్ పెట్టుకున్నారనే కారణంచేత కె. అప్పలస్వామి అనే హిందూస్తాన్‌కంపెనీ కార్మికుడిని తొలగించినట్లు ఇదివరలో ప్రకటించబడింది. బ్లాక్‌స్మిత్‌ను. తిరిగి పరపమ్మ ... అప్పలస్వామి అతనితోబాటు మొత్తం ఇరవదిమంది కార్మికులను పనినుండి తొలగించారు. ఈవిషయాన్నిగురించి మేనేజరుతో మాట్లాడుటకు సంఘాధ్యక్షులు ... గారు వెళితే మాట్లాడ నిరాకరించి అవమానపరచినారు.

## పొగాకు ధరల సబ్‌కమిటీ

### గుంటూరు జిల్లాలో పర్యటనం

గుంటూరు టొబాకో మార్కెటు కమిటీ నియమించిన కనీసధరల సబ్‌కమిటీ ఈనెల 4 వ తేదీనుండి గుంటూరు తాలూకా ముఖ్యకేంద్రాలలో పర్యటనం చేసింది.

గండవరం, కాకికొండ, తుల్లూరు, వత్తివాడు, మొదలగు కేంద్రాలలో బహిరంగసభలు జరిగాయి. ...

# పెదలంక మురుగుకాల్వ మరమ్మతుకు రైతులశ్రద్ధ

## కార్మికులను సమకూర్చడానికి ప్రయత్నాలు

కైకలూరు, జనవరి 10

పెదలంక మురుగుకాల్వ మరమ్మతు కోసరం బడ్జెటులో ప్రత్యేకించిన 3 లక్షల 20 వేల రూపాయలు కాల్వ మరమ్మతుకై ఈసంవత్సరం పూర్తిగా ఖర్చు పెట్టాలని 8 వ తేదీన పెదగొన్నూరులో జరిగిన రైతు ...

... ఆట్లూరి పూర్ణచంద్రరావు గార్లతో కూడిన కమిటీని నియమించారు.

ఉప్పు ఉటినీరు ఎదురు రాకుండా మూల్లంక్రీక్ వద్ద అడు టపే నూలనీ. వీటిలో పని చేయడానికి ఒక డ్రెడ్జరునుకూడ ప్రభుత్వం సప్లయిచేయాలని తీర్మానంలో కోరారు. తగిన కూలి, వసతులు ఏర్పరిస్తే కూలీలను సప్లయి చేయగలమని ప్రభుత్వానికి తెలియజేశారు.

గరికపూడి ఐన్నెడ్ దగ్గర 8 తూములకు పెంచి ఉప్పునీటిపోటును ఆపడానికి ఆటోమేటిక్ షట్టర్లను ఏర్పాటు చేయాలనీ మురుగుకాల్వ కుడిప్రక్కకట్ట బలం చేయాలనీ, ఈదేపల్లి, కొరుకొల్లుగ్రామాలకు మధ్య ఉన్న మెరకఅంతా ఈ ఏడే త్రవ్వించాలనీ కూడ తీర్మానంలోఉంది.

ప్రతినిధుల సమావేశానికి 22 గ్రామాల నుండి 125 గురు ప్రతినిధులు వచ్చారు. ఈ ముంపుబాధను తొలగించుకోవాలనేఆదుర్దాతో చక్కని సలహాలిస్తూ చర్చలో పాల్గొన్నారు. కైకలూరు తాలూకా రైతుసంఘాధ్యక్షులు సూరపనేని వెంకటరత్నంగారు సభను ప్రారంభించారు. కృష్ణాజిల్లా ఇరిగేషన్‌కమిటీ సభ్యులు రామినేని విశ్వయ్యగారు అధ్యక్షత వహించారు.

పెదలంక మురుగుకాల్వపూర్తి మరమ్మతుకు మొత్తం 13 లక్షల 80వేలరూపాయలు ఎస్టిమేటు వేసినా, ఈ సంవత్సరం ఖర్చుకు 3 లక్షల 20 వేలు మాత్రమే ప్రత్యేకించారు. ...

... ఆందోళన చేయాలని అధ్యక్షులు చెప్పారు.

రాత్రికి తాలూకా రైతుసంఘ కార్యదర్శి సూదాబత్తుల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు శ్రీ ముక్కామల నాగభూషణంగారు రైతు సమస్యలనుగూర్చి, ప్రస్తుత రాజకీయాలనుగూర్చి విపులంగా ఉపన్యసించారు.

ధాన్యం ధరలను తగ్గిస్తూ ప్రభుత్వంచేసిన నిర్ణయాలను ఖండిస్తూ సభలో తీర్మానించారు.

## బాదినగడ్డ ప్రాజెక్టు నిర్మించాలి

### ఆకేపాడులో రైతుమహాసభ

రాజంపేట, జనవరి 8

బాదినగడ్డ ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే పూనుకొని ఆహారసమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల 3 వ తేదీని ఆకేపాడులో జరిగినరైతుమహాసభలో తీర్మానించారు.

తాలూకా రైతుసంఘాధ్యక్షులు యన్. పెద్దిరెడ్డిగారు సభను ప్రారంభిస్తూ రైతు సమస్యలను పరిష్కరించడానికి పార్టీభేదాలు మాని ఐక్యతతో జిల్లాఅంతటా పని చేయాలని హెచ్చరించారు.

జిల్లారైతుసంఘ కార్యదర్శి ... నరసింహారెడ్డిగారు సభకు అధ్యక్షతవహించారు. ...

## సంగమేశ్వర ప్రాజెక్టు

### ఇరిగేషన్ మంత్రికి రైతుసంఘ నివేదిక

సంగమేశ్వరం, జనవరి 12

ఇరిగేషను మంత్రి శ్రీ భక్తవత్సలంగారు 8 వ తేదీన కర్నూలుజిల్లా సంగమేశ్వరం వచ్చారు.

తాలూకా రైతుసంఘంవారు ఎర్రజెండాలతో ఊరేగింపుగా వెళ్ళి రైతుసమస్యలపై మంత్రిగారికి ఒక మెమోరాండం యిచ్చారు.

రాయలసీమలో బట్టలనూలుమిల్లులు నిర్మించాలని రు 500 లకు తక్కువ ఆదాయంగల రైతులపైఋణమిశస్తురద్దుచేయాలనీ కౌలుదార్ల చట్టం తేవాలనీ, సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలనీ, మెమోరాండంలో వ్రాశారు. జమీందారీలను ఎట్టి పరిహారంలేకుండా రద్దు చేయాలని కోరారు. తాలూకా రైతుసంఘ కార్యవర్గసభ్యులు యన్. యం. ఖాన్‌గారు మెమోరాండం చదివి వినిపించారు.

మంత్రిగారు వేసిన ప్రశ్నలకు జవాబు చెప్పుతుండగా నివర్తి వెంకటసుబ్బయ్యగారు "టైం" లేదంటూ సంభాషణ ఆపుచేయడానికి ప్రయత్నించారు. కాని మంత్రిగారు సావధానంగా విని మెమోరండంలోని విషయాలను గూర్చి వివరిగాలితో చర్చిస్తానని వాగ్దానం చేశారు. సంగమేశ్వరం ప్రాజెక్టు ఆలస్యం కావచ్చుననీ, జమీందార్లకు కొంత నష్టపరిహారం యివ్వాల్సివుంటుందనీ అన్నారు.

## ఉండిలో 15 డి బెన్షన్లు

వుండి, జనవరి 10

ఉండి హైస్కూల్లో 15 మందిస్కూలు ఫైనల్ విద్యార్థులు డిబైన్ చేయబడ్డారు.

## నవయుగ పత్రికకు తోడ్పడండి

గుంటూరు, జనవరి 10

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి యన్. వి. నరసయ్య గారు యీ విధంగా వ్రాస్తున్నారు.

"ఆంధ్రరాష్ట్ర విద్యార్థి, యువజన మాసపత్రికగా "నవయుగ"ను నడుపుటకు శ్రీయుత పరబ్రహ్మశాస్త్రి గారు అంగీకరించారు. కాకినాడలో జరిగిన విద్యార్థి మహాసభలో కనీసం రెండు వేలరూపాయలు జనవరి 26 కు "నవయుగ"కు వసూలుచేయాలని నిర్ణయించాము. ప్రథమ సంచిక ఫిబ్రవరి 15 వ తేదీకి వెలువడగలదని ఆశించుచున్నాము. అందుకుగాను విద్యార్థి, యువజన కార్యకర్తలు పత్రికకు విరివిగా సంవత్సర, అర్థసంవత్సర చందాదారులను చేర్పించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము. సంవత్సర చందా రూ 3 రూపాయలు, అర్థసంవత్సర చందా 1-8-0 వసూలు చేసిన మొత్తములన్నియు యీ క్రింది అడ్రసుకు పంపకోరుచున్నాము.

యన్. వి. నారాయణ

మేనేజరు, నవయుగ C/o ఆంధ్ర ...

# హరిజనులకై తెరచిన ఆలయద్వారాల తలుపులు మూసుకుంటున్నాయి

## శాసనసభ్యునిపట్ల శ్రోత్రియందార్ల జబర్దస్తీ

సంగమేశ్వరం, జనవరి 8

ఈ నెల 3 వ తేదీన ఇరిగేషను శాఖ మంత్రి భక్తవత్సలంగారు సంగమేశ్వరం వచ్చారు. వీరితోపాటు శాసన సభ్యులైన బి. వెంకటరెడ్డి, యన్. వెంకటసుబ్బయ్య, యన్. శంకరరెడ్డి, యన్. నాగప్పగార్లు కూడ వచ్చారు. కాని, దేవాలయంలో జరిగిన సమావేశానికి హరిజన శాసనసభ్యులైన నాగప్పగారిని పోనివ్వలేదు. ...

... జనులను కూడా రానిస్తేనే తాము వస్తామని నాగప్పగారు అన్నారు. రెడ్డిగారు 'సరే' నని వారిని తీసికొని పోతోవుండగా శ్రోత్రియందారులు వచ్చి నాగప్పగారితో లోపలికి వెళ్ళడానికి వీలులేదని చెప్పి, వారివెంట నున్న హరిజనులను నెట్టివేశారు. నాగప్పగారు భోజనం చెయకుండానే వెళ్ళిపోయారు.

ఇదే ఆలయంలో లోగడ దేవాలయాల మంత్రి కోటిరెడ్డిగారు వచ్చినపుడు నాగప్పగారిని ప్రవేశంపనిచ్చారు.

శ్రోత్రియం దార్లను బహిష్కరించవలసినదిగా నాగప్పగారు హరిజనుల నుద్దేశించి చెప్పి వెంటనే కారులో వెళ్ళిపోయారు.

## ఆగిరిపల్లి దేవస్థానం

### ఆఫీసరు నిరంకుశత్వం

ఆగిరిపల్లి, జనవరి 11

ఆగిరిపల్లి దేవస్థానంగ్రామాలైన ఆగిరిపల్లి, వడ్లమాను, మల్లేశ్వరంగ్రామాల రైతులకు పూర్వంనుంచిన్నీ అడవినుండి కట్టె, కంప, వ్యవసాయపనిముట్లు, ఇంకా ఇతర అవసరాలకు మతెచ్చుకొనే హక్కువున్నది. 1914 నంనుండి అలాంటి హక్కు రైతులకు వున్నట్లు ఆనాటి ధర్మకర్తలు యిచ్చిన పట్టాలువున్నవి. 1902 నంలో జరిగిన ఒక కేసులో రైతులకు పర్మిషను లేకుండానే కొట్టే నరికే హక్కు వున్నదని తీర్పుచెప్పారు. కాని యిప్పటి దేవస్థానం ఆఫీసరు "నాపర్మిషను లేనిదే అడవిలో, కట్టె, కంపవగైరాలు నరకరాదు" ని వడ్లమానుగ్రామములో టముకు వేయించారు. ఆగిరిపల్లి కాపురస్థుడు మందా సూర్యంగారి కట్టె, కంప, గొడ్డళ్ళు లాగుకున్నారు. రైతులహక్కులు భంగపరచాలని రైతులలో చీలికలు పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ నెల 8 వ తేదీని దేవస్థానం రైతులంతా ఆగిరిపల్లిలో మాదల రామవయ్యగారి (కాంగ్రెసు) అధ్యక్షతన సమావేశమయ్యారు. సమావేశమునకు అన్నిగ్రామాల రైతులువచ్చారు. దేవస్థానం రైతుల ఆర్థిక, వ్యవసాయిక హక్కుల రక్షణ నిమిత్తం "దేవస్థానం రైతుల సంఘం" ఏర్పరచారు. దేవస్థానం ఆఫీసరుగారి నిరంకుశచర్యను ఖండిస్తూ తీర్మానించారు. తరువాత అధ్యక్షులుగా మాదల వెంకటప్పయ్యగారున్నూ (మా. తా. రైతు సంఘ అధ్యక్షులు) మాదల రామవయ్యగారు (కాంగ్రెసు) ప్రధాన కార్యదర్శిగాను చింతకాయల శోభనాద్రియ్యగారు సహాయకార్యదర్శిగాను ఎన్నుకోబడినారు.

## బందరులో దొంగ ఇనుము

బందరు, జనవరి 10

బందరులో దేవత కృష్ణమూర్తి, మాటూరి రామశాస్త్రి అనువారు ఇనుము దొంగవ్యాపారం చేస్తున్నారు. వీరియిద్దరు పోదా చేయగా బండిపట్టారు. మోటారు కమానుకట్టలు, కిటికీ చువ్వలు మొదలైన యినుప సామానులు పది బండ్లవరకు పట్టుబడింది. యీ సామానంతా పోలీసు స్వాధీనంలో వున్నది. వీరిమీద కేసు పెట్టబడింది. మాటూరి రామశాస్త్రి ...

## నైజాం నిర్బంధ నిరసన సభలు

రాజమండ్రి, జనవరి ...

రాజమండ్రి టౌన్‌హాల్లో ... శ్రీ అవసరాల రామారావుగారి అధ్యక్షతన సభ జరిగింది. నైజాం ... తెలంగాణ ప్రజా పోరాటానికి ...

నెల్లూరు, జనవరి ...

నెల్లూరుజిల్లా మిడిల్‌స్కూల్లో శ్రీ ... మూడి నారాయణరావుగారి అధ్యక్షతన సభ జరిగింది. నైజాం నిర్బంధకాండను ఖండిస్తూ, తెలంగాణా బాధితులకు తోడ్పడాలని తీర్మానాలు చేశారు.

జయపురం, జనవరి ...

దివితాలూకా జయపురం కార్మిక (స్త్రీలు, పురుషులు) కలిసి తెలంగాణా బాధితుల సహాయం నిమిత్తం కోతకోసి రు 2 పంపించారని కొమ్మారెడ్డి వెంకటసుబ్బయ్యగారు వ్రాస్తున్నారు.

రాయనపాడు, జనవరి ...

బెజవాడతాలూకా రాయనపాడుగ్రామం శ్రీ రాతినేని రామకోటయ్యగారి అధ్యక్షతన తెలంగాణా సానుభూతిసభ జరిగింది. తెలంగాణా పోరాటాలకు తోడ్పడమని విజ్ఞప్తి చేయగా రు. 27-12-0 వసూలైంది. ... రు. 14 లు వాగ్దానాలు వచ్చాయని ... కోటయ్యగారు వ్రాస్తున్నారు.

## నిజాం ఆంధ్ర సహాయక సంఘ

### బెజవాడ వసూళ్లు

| | |
|---|---|
| గత సంచికలో | 335 |
| మహబూబ్ అదంసాహెబ్ | 1 |
| యన్. లక్ష్మయ్య | 1 |
| ఎ. బి. రెడ్డి | 5 |
| కంచర్ల సుబ్బారావుగారు | 2 |
| మాతక్కి కొండలరాయుడుగారు | 5 |
| అక్కినేని బాపయ్యగారు | 5 |
| ఎర్నేని లక్ష్మీనారాయణగారు | 15 |
| వి. కనకబాపయ్యగారు | 5 |
| యం. రామకృష్ణరావుగారు | 5 |
| సి. వి. సుబ్బయ్యచౌదరిగారు | 2 |
| విజయనగరం | |
| అల్యూమినియం వర్కర్సు | 25 |
| పోలవరం గ్రామస్థులు | 11 |
| కూచిపూడి గ్రామం | 6 |
| చెరువు కొమ్ము పాలెం | 3 |
| కోట కృష్ణారావుగారు | 5 |
| ఎ. హెచ్. బి. కె. కాపుగారు | 1 |
| కందేపు సత్యనారాయణగారు | 1 |
| డి. యం. చౌదరిగారు | 5 |
| కె. రామశేషయ్యగారు | 1 |
| కె. గోపాలకృష్ణమూర్తిగారు | 2 |
| గ్రంధి రామారావుగారు | 2 |
| గ్రంధి లక్ష్మిదాస్వామిగారు | 5 |
| మానేపల్లి సీతారామాంజనేయులుగారు | 5 |
| మద్ది సుబ్బారావుగారు | 2 |
| అభిమాని | 5 |
| గొట్టవర్తి రత్తయ్యగారు | 1 |
| అభిమాని | 0 |
| మాతేటి రామమోహనరావుగారు | 5 |
| యం. మీరామొహిద్దీన్‌గారు | 1 |
| నాదెళ్ళ గంగాధరరావుగారు | 5 |
| శ్రీ హరి ... | 1 |
| కె. వి. కృష్ణారావుగారు | 1 |
| బి. రాటగోపాలంగారు | 11 |
| యన్. చిన్నారావుగారు | 2 |
| ఎ. సుబ్బారావుగారు | 2 |

# చైనాలో కమ్యూనిస్టు విజయాలు

## పీపింగ్‌నగరానికి 11 మైళ్లలో కమ్యూనిస్టు సేన

నాన్‌కింగ్, జనవరి 12

ఉత్తర కియాంగ్సు రాష్ట్రంలో కీలకస్థానమైన సుచౌపట్టణప్రాంతంలో కొమింటాంగు సేనలపై కమ్యూనిస్టులదాడి తీవ్రంగా సాగుతూంది. దీనికి అగ్నేయంగావున్న సుచీన్ అనేనగరం కమ్యూనిస్టు సేనలు సమీపిస్తున్నాయి. సుచీన్‌కు ఏడుమైళ్ళ దూరంలోవున్న చౌహో అనే ప్రదేశం కమ్యూనిస్టుల వశమయిందని కొమింటాంగు వార్తా సంస్థ ఒప్పుకుంది.

ఉత్తర కియాంగ్సు రాష్ట్రంలో నాలుగవ కమ్యూనిస్టుసేన 20 వేల సైనికులతో కొత్తి దండయాత్ర ప్రారంభించిందని ఈ వార్తా సంస్థ ప్రకటన.

### పీపింగ్ రంగంలో

ఉత్తర చైనాలో చాల ముఖ్యపట్టణమైన పీపింగ్ (దీనికే పెకింగ్ అని మరొక పేరు) నగరాన్ని చైనా కమ్యూనిష్టుసేనలు సమీపిస్తున్నాయి. నగరం సమీపంలో 7 పట్టణాలు కమ్యూనిస్టుల వశమయ్యాయనీ, మరొక 12 నగరాలమైకి ఆ సేనలు వస్తున్నాయనీ కొమింటాంగు ప్రభుత్వోద్యోగులు ఒప్పుకుంటున్నారు. పీపింగ్ నగరానికి కమ్యూనిస్టుసేనలు 11 మైళ్ళ దూరంలోనే ఉన్నాయి.

### మంచూరియా రంగంలో కొమింటాంగు తీవ్ర నష్టాలు

1946 లో ఒక్క మంచూరియా రంగంలోనే కొమింటాంగు సేనలు కమ్యూనిస్టులపై 1826 పోరాటాలు జరిపాయని మాస్కో రేడియో ఈవేళ ప్రకటించింది. సంవత్సరం పొడుగునా, కమ్యూనిస్టులపై కొమింటాంగు దాడులు లేకండా ఒక్కరోజు కూడా గడవలేదనీ, ఈ దాడుల్లో అమెరికావారు కొమింటాంగుకు పూర్తిగా సాయంచేశారనీ మాస్కో రేడియో వివరించింది.

ఈ యుద్ధాల్లో కమ్యూనిస్టు సేనలు గెరిల్లా పద్ధతులవలంబించి కొమింటాంగుకు అపార నష్టం కలుగజేశాయి. 1946 లో మొత్తం 30,176 కొమింటాంగు సైనికులు చనిపోయారని మాస్కోరేడియో తెలిపింది 44,439 మంది గాయపడ్డారు. 66,722 మందిఖైదీలయ్యారు. 12,121 మంది కొమింటాంగు సైనికులు తమంతట తాము కమ్యూనిస్టులకు లొంగిపోయారని తెలిపింది.

# సప్లయిశాఖలో సమ్మె ముగిసింది

కలకత్తా, జనవరి 12

కేంద్రప్రభుత్వ సప్లయిశాఖలోని గుమాస్తాలు నేటికి 27 రోజులనుంచి చేస్తూన్న సమ్మె విజయవంతంగా ముగిసినట్లు తెలుస్తూంది. "యూనియన్‌యొక్క ప్రధాన కోరికలమీద గౌరవనీయమైన ఒడంబడిక కుదిరింది" అని యూనియను కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

ఉద్యోగాలనుంచి తొలగించడం,పోదాలు తగ్గి చడం నిలబడాలనీ, ఉద్యోగాలనుంచి తీసివేసినవారికి ఇతర పనులు చూపించాలనీ యూనియన్ను కోరింది.

ఈ సమ్మెకు సానుభూతిగా జనవరి 10 వ తేదీన 18 వేలమంది ప్రభుత్వపు గుమాస్తాలు, విద్యార్థులు సమ్మె చేయడము, లాఠీచార్జీలు జరగటము, 300 మంది వరకూ అరెస్టు చేయబడడము, పాఠకులు చదివే వుంటారు.

# రాజ్యాంగసభ సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రకటించాలి

## ఫార్వర్డుబ్లాక్ మహాసభలో అధ్యక్షుని ప్రకటన

ఆరా (బీహారు), జనవరి 12

ఈవేళ యిక్కడ జరిగిన అఖిలభారత ఫార్వర్డుబ్లాకు వార్షిక మహాసభలో, అధ్యక్షుడు శార్దూల్‌సింగ్ స్వాతంత్ర్యసంపాదనకై 10 అంశాలతో గూడిన ఒక కార్యక్రమం సూచించాడు. అందులో ముఖ్యమైనవి:

(1) సాయుధ సైనికులలోను, పోలీసులలోను జాతీయ భావాలు పెంపొందించాలి. (2) యువకులందరూ ఆయుధాలు ఉపయోగించడం నేర్చుకోవాలి: అంతిమస్వాతంత్ర్య పోరాటం ప్రారంభమైనప్పుడు అది అవసరం కావచ్చు. (3) అజాద్ హింద్‌ఫౌజు నాయకత్వం క్రింద దేశమంతటా వాలంటీర్ దళాలు ఏర్పడాలి. (4) యూరపియన్ సామ్రాజ్యవాదుల క్రింద, అమెరికా సామ్రాజ్యవాదుల క్రింద, పీడింపబడే ఆసియా ఖండ దేశాలన్నిటినీ ఏకచ్ఛత్రాధిపత్యక్రిందకు తీసుకు రావాలి. (5) రాజ్యాంగ నిర్మాణ సభను ఒక విప్లవ సంస్థగా మార్చాలి: అది సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, న్యాయసమ్మతమైన రాజ్యాంగాన్ని తయారు చేయాలి: సర్వాధికారాలు గల నిజమైన తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచాలి.

శార్దూల్‌సింగ్ ఇలా మాట్లాడాడు: "బ్రిటిష్ వారు ఇండియాకు స్వాతంత్ర్యం మిస్తామన్న మాట త్రికరణశుద్ధితో కూడుకొన్నది కాదు. రాజ్యాంగ నిర్మాణ సభకు నిజమైన అధికారాలు లేవు. దీనికిగల కొద్ది అధికారాలు బ్రిటన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడివున్నాయి. దీని నిర్ణయాలు ఏపార్టీ మీద అమలు జరపడానికి వీల్లేదు. నిజమైన అధికారం బ్రిటన్ చేతుల్లోనేవుంది. ఇలాంటి బూటకపు సంస్థకు సర్వాధికారాలు వున్నాయంటూ నెహ్రూవంటి రాజనీతిజ్ఞుడుకూడా పలకడం ఆశ్చర్యంగావుంది.

### త్వరలో మరో యుద్ధం రావచ్చు

"అంతర్జాతీయరంగంలో, రష్యాకూటమికి బ్రిటన్ - అమెరికాల కూటమికిమధ్య పొత్తు కుదరకంలేనట్లు కనిపిస్తోంది మరో ప్రపంచ యుద్ధం ప్రారంభమవడానికి నేడెన్నో అవకాశాలున్నాయి. ఇందుకే బ్రిటన్ యీ రోజున సహకారంకొరకు ఆదుర్దాపడుతోంది. రష్యా బ్రిటన్‌లు కలిసిపోతే భారతీయుల వాంఛలు ఎంతవరకు ఈడేరుతాయో అనుమానం.

### స్వాతంత్ర్య సంపాదనకు లీగు ఆటంకం

"మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సంపాదించడంకోసంచేసే ప్రయత్నాలకు ముస్లిం లీగు తన మొండిపట్టుదలవల్ల ఆటంకాలు కలిగిస్తోంది. దేశాన్ని విభజించిపాలించడానికదొక సాధనంగావినియోగపడుతోంది.మరో పోరాటం ప్రారంభిస్తేగాని, మనకు స్వాతంత్ర్యం లభించదు.

"నేడు కాంగ్రెసు నాయకులు చాలా నీచ వైఖరి నవలంభిస్తున్నారు. ఇందుకు కారణం మనలో ఉన్న బలహీనతే.

# అమెరికా నౌకా కేంద్ర నిర్మాణం శాంతికి ముప్పు

## 'ఇజ్వెస్టియా' తీవ్రవిమర్శ

మాస్కో, జనవరి 12

పసిఫిక్కు దీవుల్లో అమెరికా యుద్ధనౌకా కేంద్రాలను నిర్మించి, పెంపొందించాలని సూచిస్తూ అమెరికా ప్రతినిధుల సభ యొక్క నౌకా శాఖవారు ఇటీవల ఒక రిపోర్టు తయారు చేశారు. దీనిని తీవ్రంగా విమర్శిస్తూ సోవియటు ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్టియా' ఈ వేళ ఇలా రాసింది:

"ఈ సూచన శాంతికి దోహదం కలిగిస్తుందని ఎవ్వరూ అనలేరు. ఈ అమెరికా వ్యూహంలో ఉత్తరశ్రేణి అల్యూషియన్, క్యూరైల్ దీవుల్లో ఉండాలట; కానీ క్యూరైల్ దీవులు సోవియటులో ఒక భాగమయాయన్న విషయాన్ని ఈ అమెరికన్లు మరచిపోయినట్లుంది. (ఈ దీవులు, సోవియటుకు చెందాలని క్రైమియా సమావేశంలో రూజ్వెల్టు, చర్చిల్, స్టాలిన్‌లు నిర్ణయించారు. దానిప్రకారం సోవియటు వీటిని స్వాధీనంచేసుకుంది.) దురాక్రమణ దుర్దాహంతో వీరు, వళ్లుమరచి కొటుకు పోతున్నారు.

"యుద్ధం ముగిసి 18 మాసాలు గడచిపోయాయి. అమెరికాపై ఎవ్వరు కత్తికట్టడంలేదు. ఏలాంటి యుద్ధప్రమాదమూలేదు. పైగా, మిత్రరాజ్య మహాసభ ఆయుధవిసర్జన తీర్మానం మొన్న మొన్ననే చేసింది. ఈపరిస్థితుల్లో అమెరికా తన నౌకాకేంద్రవ్యూహాన్ని విస్తరించుకో జూస్తుంది. ఇది సుస్థిరశాంతిని బలపరుస్తుందని ఎవ్వరనగలరు?"

# సోవియటు అఫ్ఘన్ సరిహద్దు ఒడంబడిక

మాస్కో, జనవరి 13

అఫ్ఘనిస్తాన్, సోవియటు దేశాలమధ్య సరిహద్దులలో, రెండు దేశాలకు శ్రేయస్కరమైన మార్పులు చేస్తూ జూన్ 13 న ఒక ఒడంబడిక కుదిరింద. ఈ ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలూ ఖాయం చేశాయి. ఈ వేళ కాబూల్‌లో అఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి, సోవియటు రాయబారి పై ఒడంబడికను తమ తమ ప్రభుత్వాలు ఖాయంచేసిన పత్రాలను ఒకరికొకరు ఇచ్చుకున్నారు.

# అంతర్యుద్ధం అవసరమైతే అందులో పాల్గొంటాం

"దేశంలో అంతర్యుద్ధం వస్తుంది గనుక ఓపిక పట్టమని ధర్మోపన్యాసాలు చేయడం బ్రిటిష్ వాళ్లు చేయవలసిన పని; మన పని కాదు. అంతర్యుద్ధమే అవసరమైతే అందులో మనం పాల్గొందాం. పిరికి పనాసకి, చెడు లక్షణాలకూ అది మంచిమందు."

తర్వాత శార్దూల్‌సింగు బీహారు, బెంగాల్ రాష్ట్రాలలో జరిగిన హిందూ - ముస్లిం కొట్లాటలను తీవ్రంగా ఖండించాడు.

దేశంలో కాంగ్రెసే పెద్ద సంస్థ గనుక, అది అజాద్ హింద్ ఫౌజుకు చేసే సహాయాన్ని స్వీకరించాలనీ, పోరాటం అవసరమైనప్పుడు నేతాజీ బోసు కార్యక్రమాన్ని అవలంబించాలనీ ఆయన అన్నాడు.

జపాన్‌లోను, జర్మనీలోను ఉన్న స్వతంత్ర పార్టీలతో ఫార్వర్డుబ్లాకు సంబంధం పెట్టుకోవాలనీ, వాటి సహాయంతో సామ్రాజ్య శక్తుల్ని ప్రతిఘటించాలనీ ఆయన సూచించాడు.

# మతకలహాల కేసులో మరణశిక్ష

బర్ద్వాన్, జనవరి 12

1946 ఆగష్టు 19 వ తేదీన రాణీగంజ్‌లో జరిగిన కొట్లాటల సందర్భంలో గుమాఖాన్ అను ఆయనకు ఉరిశిక్ష విధించబడింది. గుమాఖాన్ రాణీగంజ్ ముస్లింలీగుకు అధ్యక్షుడు. మునిసిపల్ కౌన్సిలరు.

ఆ కొట్లాటల రోజున గుమాఖాన్ 13 ఏళ్ళ బాలుడిని చంపివేశాడని నేరారోపణ చేయబడింది జ్యూరీఅంతా ముద్దాయి దోషియేనని అభిప్రాయం ఇచ్చారు.

(మొదటి పేజీ తరువాయి)

సైనిక కేంద్రాలు, బ్రిటిష్‌వాళ్ళ చేతులలో పెట్టింది. సోవియటు వ్యతిరేక పంథాను అవలంబించుతున్న టర్కీ ఈజిప్టు వ్యవహారాలలో కూడ వేలు పెట్టింది. ఈజిప్టుపై బ్రిటన్ సైనిక పెత్తనం ఉండే ఒడంబడికను ఈజిప్టు అంగీకరించాలని ఒత్తిడితెచ్చింది.

ఈజిప్టు – బ్రిటన్‌లు ఒక సంయుక్త రక్షణ ఉపసంఘం ఏర్పరచాలన్నది ఆంగ్లో–ఈజిప్షియన్ రాయబారాల్లో ఒక అంశం. ఈ ఉపసంఘంలోకి సిరియా, లెబనాన్‌లను కూడా తీసుకురావాలని బ్రిటన్ ఒత్తిడి తేవడంలో గల అంతరార్థం ఏమిటో మనకు గ్రాహ్యం అవుతుంది. "సిరియా, లెబనాన్‌లు పాల్గొంటేనే సూయెజ్‌ను రక్షించడం వీలవుతుంది," అని సెప్టెంబరు 13 న చర్చిల్ కొడుకు ప్రకటించాడు. పెనంమీద నుంచి పొయ్యిలో పడ్డ సామెతలాగా, సిరియా లెబనాన్‌ల గతి అయిందని ఈజిప్షు వాఫ్డ్ పత్రిక వ్రాసింది. "సిరియా లెబనాన్‌లనుండి ఫ్రెంచివారిని తరుముటలో బ్రిటన్ సాయపడటానికికారణం, వారిస్థానాన్ని తాను ఆక్రమించడానికే" అని ఈ పత్రిక వ్రాసింది.

బ్రిటన్‌చేతిలో కీలుబొమ్మ అయి నామమాత్రపు స్వాతంత్ర్యాన్ని పొందిన ట్రాన్సుజోర్డాన్ ఇవాళ టర్కీతో సంధిచేసుకొన్నదంటే అది బ్రిటిష్ కుట్రలో ఒకభాగమే. బ్రిటిష్‌వారి యజమాన్యాన టర్కీ అభివృద్ధి నిరోధకమైన పాత్రను వహించి, వినాశకర పంథా త్రొక్కుతోంది. పశ్చిమ ఆసియా కూటమి నేర్పరచుటలో టర్కీ నాయకత్వం వహించుతోంది.

ఈనాడు సిరియాలో బ్రిటిషు సైన్యాధిపతులు వర్తక వ్యాపారాలలో జోక్యం కలుగ చేసుకొంటున్నారు. రాజకీయాలలో కూడ ఊరికే కూర్చోడంలేదు. సిరియాను తిరిగి తన ఆధిపత్యంక్రిందకు తేవాలని చూస్తున్న టర్కీని ప్రోత్సహించుతోంది బ్రిటన్.

పశ్చిమఆసియాలో ఏర్పడే ఈ కూటమి అరబ్బుప్రజల క్షేమానికి ఏమాత్రం సహాయపడదు. బ్రిటిషు సామ్రాజ్యవాదులకే తోడ్పడుతుంది.

# "మమ్ము జయించడం మీతరంగాడు"

## ఫ్రెంచివారికి వీట్ - నామ్ అధ్యక్షుని హెచ్చరిక

పారిస్, జనవరి 11

"యుద్ధం ప్రారంభమయి 20 రోజులయినా ఫ్రెంచివారు వీట్ - నామ్‌ను జయించలేకపోయారు. 20 ఏండ్లకయినా వారు మమ్మల్ని జయించడం అసంభవం." అంటూ అధ్యక్షుడు హో-చిమన్ రేడియోలో ప్రసంగించారు. సైగాన్ - దాలత్‌లమధ్య రైల్వేలకు గండిగొట్టామని వీట్ - నామ్ రేడియో ప్రకటించింది. ఇందువల్ల కొచిన్ చైనామండి వచ్చే ఫ్రెంచిసేనల, ఆహారపదార్థాల సరఫరా దెబ్బతింటుంది.

# కీలుబొమ్మ ప్రభుత్వం ఏర్పరుస్తారా?

పారిస్, జనవరి 12

ఇండో-చైనాలో పర్యటనంచేసి, ఫ్రెంచి సైన్యాధిపతి జనరల్ లెక్‌లెర్క్, వలస మంత్రి మోటెట్ పారిస్ తిరిగి వచ్చారు. ఫ్రెంచి మంత్రివర్గం వీట్ - నామ్ పరిస్థితులను చర్చించుతోంది.

వలసమంత్రి వచ్చీరావడంతోనే ఒక రేడియో ఉపన్యాసం ఇచ్చారు. ఆ ఉపన్యాస ధోరణి చూస్తే వీట్ - నామ్‌లో కీలుబొమ్మ ప్రభుత్వం స్థాపించే ఉద్దేశ్యం ఉన్నట్లు స్పష్టపడుతుంది.

వలస మంత్రి ఇలా అన్నారు:

"ఇండో — చైనాను గురించి అనేక రకాలుగా చెప్పుకొంటున్నారు. కాని అక్కడ మనం హత్యలూ దోపిడీలు సాగించడంలేదు. అక్కడ శాంతికోరే ప్రజలుకూడా కొందరున్నారు. మనం అక్కడ శాంతిని తిరిగి నెలకొల్పుతున్నాం. అనేక కష్టాలను ఎదుర్కోవలసి వచ్చినా, వాటిని మనం పరిష్కరించుకోగలం. ఇండో చైనా ప్రజల నిజమైన ప్రతినిధులతో సమాధాన పడటంవల్ల శాంతిని స్థాపించగలం."

ఫ్రెంచి సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకుడు బొలిన్ అనే ఆయనకూడా ఇండో-చైనా పరిస్థితులు పరిశీలింప వచ్చారు. ఇతడు కూడ వలసమంత్రి పాడిన పాటనే పాడాడు.

# జనవరి 21 న వీట్-నామ్ దినం

## విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 11

అఖిలభారత విద్యార్థిఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అన్నదా శంకర భట్టాచార్య ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

"తమ స్వాతంత్ర్యంకోసం ఫ్రెంచి సామ్రాజ్యవాదుల్ని ఎదిరించి పోరాడుతున్న వీట్-నామ్ ప్రజలను ప్రతి భారతీయ విద్యార్థి అభిమానిస్తాడు. వీట్ - నామ్ రిపబ్లిక్కు విజయం ప్రపంచంలో స్వతంత్రతకోరే ప్రతి ఒకరికీ బలం. అందుచేత మనం జరిపే స్వాతంత్ర్య వారంలో జనవరి 21 నాడు భారతదేశం అంతటా వీట్-నామ్ దినం జరపవలసిందని కోరుతున్నాను. వీట్-నామ్ సమస్యను భద్రతాసంఘంలో తీసుకురావలసిందని తాత్కాలిక ప్రభుత్వాన్ని కోరండి. వీట్-నామ్‌ను బలపరుస్తూ ప్రచారం చేయవలసిందనీ. ముఖ్యంగా ఫ్రాన్సులో తీవ్రప్రచారం సాగించాలనీ, ప్రపంచ యువజన ఫెడరేషనుకు, అంతర్జాతీయ విద్యార్థి సమ్మేళనకు కేబుల్స్ యివ్వండి. ఫ్రెంచి లెగేషన్ (విదేశాంగ కార్యాలయ ప్రతినిధులు)వున్న నగరాలన్నిటా బ్రహ్మాండమైన ఫ్రాన్సు వ్యతిరేక ప్రదర్శనాలు చెయ్యండి. వీట్-నామ్ పోరాటంయెడ సానుభూతి తెలుపుటకు అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ శాఖలు ధనం ప్రోగుచేసి మిస్టర్ మై-తే-చూ (పారిస్‌లోని వీట్ - నామ్ ప్రతినిధి దళంలోని సభ్యుడు. భారతదేశంలో వుంటున్నారు), వై. యమ్. సి. ఏ., న్యూఢిల్లీ అనే ఎడ్రసుకు పంపాలి."

# బర్మాలో స్వాతంత్ర్యవారం

రంగూన్, జనవరి 11

నిన్నటినుండి బర్మాఅంతటా స్వాతంత్ర్య వారోత్సవాలు ప్రారంభమైనాయి. అన్నిచోట్ల ప్రజలు ఉత్సాహంతో ఊరేగింపులు, ప్రదర్శనాలు జరుపుతున్నారు.

జనరల్ అంగ్‌సాన్‌యొక్క 'పీపుల్స్ వలంటీర్ కోర్' నేడు రంగూన్ వీధులలో బ్రహ్మాండమైన ప్రదర్శనం చేసింది.

అంటి ఫాసిస్టులీగ్ తాత్కాలిక అధ్యక్షుడు మా దాకిన్ "స్వాతంత్ర్యవార ప్రదర్శనాలు మా పోరాటానికి నాంది" అన్నారు.

"లండన్ సంభాషణలు నెగ్గుతాయనే ఆశ మా కెవ్వరికీ లేదు. మా నాయకులు వట్టి చేతులతో వస్తారనే మా అందరి అభిప్రాయం. మేము పోరాడే స్వాతంత్ర్యాన్ని గెల్చుకుంటాం," అని అన్నారు.

END OF ISSUE